# ప్రేమలో ఫోములు

ధరణికోట (డి.వి) రమణ్ కుమార్



## సాయంత్రం ఆరు దాటు

తోంది!

ఫోన్ చేయాలి! ప్రమీలకి...

ప్రమీలెవరని చచ్చు పుచ్చు ప్రశ్న లేస్తే పుచ్చొంకాయల్ని విసిరేసినట్టుమిమ్మల్ని విశిరేగల్ను! అయినా చెప్తోన్నా— ఆమె నాజాజీ, విరజాజి, సన్నజాజి, చేమంతి, పూబంతి, నావలపుల ఇంతి!

ఎంత 'పూలబిజినెస్సు' వుంటే మటుకిలా పూల గూర్చి సుత్తేసి మిమ్మల్ని విసిగించడం భావ్యమా అని మీకంటే మటుకు వాడిన మల్లెల్ని విసిరేసినట్టు మరోసారి మిమ్మల్ని విసిరేయగలను-! ఫొనెత్తాను-182 రింగ్ చేశాన్! ఈరోజే నాకు ఫోనొచ్చింది! మొదటగా నాఇంతికి చేయలనీ—

"ట్రింగ్...ట్రింగ్—ట్రింగ్"

"హల్లో 182 యేనా? ప్రమీలా?" అరిచేను!

"హాఁ—ప్రేమాలయమే? ఎవర్ని ప్రేమించాలి మీరు? మాఫీజు— ఆదే! ప్రేమించే పద్ధతులు చెప్పినందుకు ఫీజు పంద..." టక్కున పెట్టేసు- వెధవ ఫోను- అన్నీరాంగ్ నంబర్లే—మరోసారి రింగ్ చేసేను-

"హల్లో—హల్లో...హ-ల్లో-హ..ల్లో-హాఁ" నాగొంతు జీరోయింది. 'వాడండి సెక్స్ ఫొంట్సులో 302 ఫార్ములో టాబ్లెట్లు టాంబ్లెట్లు-ఛ!'

"హల్లో హ-ల్లో-ల్"

"ధన్-ఢుబ్-డబ్ ఢాం"

నాచెవి అవిఆరంపోయింది. ఇవేం శబ్దాలబ్బా? కోంపదీసిప్రమీలా "అయ్యో ఆర్ బాబు" వెధవ పీనుగేమన్నా మాట్లాడ్తోన్నాదేంటి?— ఒణుకొచ్చింది! టక్కున పెట్టి. మళ్లీ అయిదు నిమిషాలకి మళ్ళీ "కొట్టేను!"

"హల్లో-హా ం వ .హ..లో..లవ్..."

"ఎవరూ! ఇలో షుగర్ మింగినంత ఆనందం! ప్రమీలా..! ఓనా ప్రమీలా! లైన్లోకి వచ్చితివా? ఏమినా భాగ్యమూ! ఎలవున్నావ్ ఓ ప్రమీలా? నీ ఫోనుకే జోహారి కాంచ.."

"ప్రమీలా...నువ్వేనా!.నువ్వేనాడార్లింగ్!"

"ఎవరూ.. రమణా.. హయ్యయ్యో య్యో..,ఏంటీ?

"నాకల్లో-నాఒంట్లో -నా ప్రక్కల్లో! నువ్వు రోజూ. వచ్చేస్తున్నావ్ "మీలా..! చంపెయ్యకు.ఒక్కసారి ఈరోజు సాయంత్రం పార్క్ కి రావూ..! అరుస్తోందగా అప్పుడొచ్చేయవి...

"ఢబ్..కుయ్యో-ఢింఢిం" ఫోన్లో శబ్దాలు!

అవతలి నుంచి ప్రమీల అరుస్తోంది.

"ఓకే! అలాగే కానీ, ఇంకేంటి కబుర్లు?

"ఏమని చెప్పుదును దేవీ...."

అదెవటీ?మధ్యలో అదెవటాంటాం?"

అరుపు!(ఉరుము!).

"అయ్యో! ప్రేమక్కువై నేనే అలా పిల్చేను మీలా?"

కిలకిల! కళకళ! అది 'మీల' నవ్వే! ఆమెలా నవ్వుతోండగానే ఫోన్లో రకరకాల సౌండ్స్, బప్పీలహరి మ్యూజిక్కులు విన్పడ్డాయి! ...పడి "హలో హలో" అంటూ అరవసాగేను! అదిగో అప్పుడే మొదలయ్యింది ఒకే ఫోన్లో అరుగురి అరుపులు!

"హల్లోవ్ ప్రమీలా-"

"ఆనేనే, ఏంటి! పచ్చడి పెట్టారా.. ధన్'ధం!"

"అకాంట్రాక్ట్ ఎలాగన్న ఒప్పించవయ్యా మొగుడా?"

ఢాంఢంఢొంతుస్ బుస్స్...

"ఏంటి. ఆశబ్దాలేంటి రవణోయ్... హల్లో..."

"హల్లో పాల్వంచ కాల్ బుక్ చేసారుగా, ఇదిగోండి-"

"ట్రింగ్- జుయ్యయ్ సుయ్యోసుయ్యో"

"హల్లో పాలకొల్లు సుబ్బారావ్‌గారేనా? మీ అవిడ "డాం" అట! మరి పార్టీ?"

వదినమ్మాయ్. మాపిల్ల 21వరోజు ఈరోజే మీరూ.."

ఢఢీం సుయ్యో జ్ఞాయ్యో—

"ప్రమీలా-ప్రమీలా ప్ర--

"ఆవకాయ పచ్చడా?"

"హల్లో సిద్దాంసుపత్రండీ ఏవరూ 12వబెడ్డా."

"హల్లో రవణా...ర....వ....ణా."

"హల్లో పత్రికాఫీసా....నా, కథేమయ్యిందాస్సార్?"

"హల్లో...హ....ల్లో ..ర..వ..ణా"

"నాయకోయ్ ..అమ్మోయ్ .ఈయన ఈమధ్య అసలు వంట చెయ్యట్లేదమ్మోయ్...మీ రాండి అర్జెంట్!"

"ప్ర.... ...మీ.... ....

"ఆ కాంట్రాక్టు..."

"ఢఢోం జుయ్....ఢాం....సుయ్."

"రవణా...ఢ....ర....ర..."

"ప్రమీలా...ప్రమీలా...ప్ర..మీ..లా"

జుట్టు పీక్కొని, షర్టు చింపుకుని, ఓసారి కొత్త ఫోన్ చూసి, పళ్ళు కొరుక్కొని దాన్ని నేలకేత్తి కొట్టి భోరుమంటూ క్రింద కూలబడ్డాను.—